అనుమతులు లేని లక్కీడ్రా స్కీమ్



4వ పేజీలో..

www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

ఆలయ ఆదాయం నుంచి జీఎస్టీ కట్టాల్సిందే!



5లో..

హైదరాబాద్, సంపుటి : 3 సంచిక: 300 శనివారం 22-11-2025 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల:5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

## కేంద్ర నిధుల కోసం...

# బీసీలను బలి చేస్తున్న రేవంత్

### కేంద్రం ఇచ్చే మూడు వేల కోట్ల కోసం రెండు కోట్ల మంది బీసీలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్

ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన 130 బీసీ కుల సంఘాల, 45 బీసీ, ఉద్యోగ, విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

బిసి రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంకు తగిస్తూ మంత్రివర్గ నిర్ణయం

సంవత్సర కాలంగా 42 శాతం రిజర్వేషన్లను కుదురగొట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం అన్న బీసీ నేతలు

ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహ రించుకోవాలి

లేనిపక్షంలో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుంది

బీసీ సంఘాల సమావేశంలో ఆర్. కృష్ణయ్య హెచ్చరిక




**హైదరాబాద్ నవంబర్ 21(భద్రాద్రి న్యూస్):**

స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంకు తగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాలి.లేక పోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని అఖిలపక్ష సమావేశంలో హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన క్యాబినెట్ లో స్థానిక సంస్థలలో బిసిల రిజర్వేషన్లు 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలను మోసం, దగా చేయడమేనని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ రించుకోవాలని శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది. ఆర్ కృష్ణయ్య ..మిగతా 2లో

## లక్షల కోట్ల భూములు మింగేస్తున్న

# రేవంత్ ముఠా

### ఐదు లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమికి రెక్కలు

నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు

మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్ నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**





రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా ఐదు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉ ద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల ..మిగతా 2లో

## అమెరికాతో 93 మిలియన్ డాలర్ల

# ఆయుధ ఒప్పందం

అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం



2

# హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

### స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 21 : ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు.



## హమాస్ తరహాలో

## ఆయుధాలను దాచేందుకు

# ఆసుపత్రుల ఎంపిక

హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర

ఎన్ఐఎ దర్యాప్తులో వెల్లడవుతున్న నిజాలు




2



## తెలంగాణ ప్రాజెక్టులను

# కాపాడుతున్న చంద్రబాబు

### కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

### సీఎంకు జగన్ తొమ్మిది పేజీల లేఖ

**అమరావతి నవంబర్ 21(భద్రాద్రి న్యూస్):**

కృష్ణా నది జలాలను కాపాడటంలో ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం చంద్రబాబుకు తొమ్మిది పేజీల సుదీర్ఘ లేఖను పంపించారు. ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఒక్క టీఎంసీ నీరు తగ్గినా ..మిగతా 2లో

## మూడేళ్లలో 17 లక్షల

# ఇళ్ల నిర్మాణం

### ఉగాది నాటికి మూడు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి


ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహ ప్రవేశాలు

కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు

**అమరావతి నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి ..మిగతా 2లో



# ఇఎంఆర్ఎస్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్

### తెలంగాణ విద్యార్థులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 21(భద్రాద్రి న్యూస్):**

4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను ..మిగతా 2లో



# ప్రపంచ ప్రజలకు మెరుగైన భవిష్యత్తు అందించడమే లక్ష్యం

జీ20 సమావేశంలో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా చేరుకున్న మోదీ

భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్ఏ కూటమి సమావేశానికి హాజరు

ఈ సమావేశాలకు హాజరుకాని ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్




2

# ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్

### నోయిడాలో జరిగిన పోటీలలో స్వర్ణం సాధించిన జరీన్



**న్యూఢిల్లీ నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

ప్రపంచ బాక్సింగ్ కప్ తుది పోరులో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్. ఈ ససందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ ..మిగతా 2లో

# అమల్లోకి వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు

29 కార్మిక చట్టాల స్థానంలో కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లు

కనీస వేతనానికి గ్యారెంటీ, గ్రాట్యుటీ, సామాజిక భద్రతకు పెద్దపీట

కార్మికులందరికీ కనీస వేతనం, అపాయింట్మెంట్ లెటర్ గ్యారెంటీ

భద్రత చర్యలకు లోబడి రాత్రి వేళలో స్త్రీలు పని చేయడానికి అనుమతి



2

# అమల్లోకి వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు

**న్యూఢిల్లీ నవంబర్ 21(భద్రాద్రి న్యూస్):**

భారతదేశంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మిక చట్టాలకు కేంద్రం గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. 29 కార్మిక చట్టాల స్థానంలో కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లు, తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు కార్మిక శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అధికారికంగా పేర్కొన్నారు. కనీస వేతనానికి గ్యారెంటీ, గ్రాట్యూటీ, సామాజిక భద్రతకు పెద్దపీట వేయడంలో భాగంగానే ఈ కొత్త చట్టాలను తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు ఇప్పటికే ఉన్న 29 కేంద్ర కార్మిక చట్టాల స్థానంలో ఉంటాయి. కనీస వేతనాలను నోటిఫైడ్ 'షెడ్యూల్డ్ ఉద్యోగాల'కు అనుసంధానించే మునుపటి వ్యవస్థను భర్తీ చేస్తూ, అన్ని రంగాలలో కనీస వేతనాలు, సకాలంలో వేతనాల చెల్లింపు హక్కును ఈ కోడ్ వివరిస్తుంది.ట్రేడ్ యూనియన్లపై నియమాలు, వివాద పరిష్కారం, తొలగింపులు/మూసివేతలకు సంబంధించిన షరతులను ఒకే చట్టంగా చేయడం, కొన్ని ప్రక్రియల




ద్వారా పారిశ్రామిక సమ్మతిని క్రమబద్ధీకరించడం ఈ కోడ్ లక్ష్యం. సామాజిక భద్రత, పీఎఫ్, ఈఎస్ఐసీ, ఇతర సంక్షేమ చర్యలకు చట్టపరమైన నిర్మాణాన్ని విస్తరిస్తుంది. అంతే కాకుండా మొదటిసారిగా గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ కార్మికులను సామాజిక భద్రతా పథకాల పరిధిలోకి తీసుకు రావడానికి స్పష్టమైన ఎనేబుల్ ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టిస్తుంది. ఈ కోడ్ కార్యాలయ భద్రత, పని పరిస్థితులపై బహుళ చట్టాలను ఒకే ప్రమాణాల సమితిలో విలీనం చేస్తుంది. కొత్త కార్మిక కోడ్‌ల ద్వారా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. ఇందులో 40 ఏళ్లు పైబడిన కార్మికులకు ఉచిత వార్షిక ఆరోగ్య తనిఖీలు, కార్మికులందరికీ కనీస వేతనం గ్యారెంటీ, అపాయింట్మెంటు లెటర్ గ్యారెంటీ, సమాన పనికి సమాన వేతనం, మహిళల ఆమోదం, భద్రత చర్యలకు లోబడి రాత్రి వేళలో స్త్రీలు పని చేయడానికి అనుమతి, 40 కోట్ల మంది కార్మికులకు సోషల్ సెక్యూరిటీ, ఏడాది తర్వాత ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిస్‌కు గ్రాట్యూటీ, ఓవర్ టైంకు రెట్టింపు వేతనం, ప్రమాదకర రంగాల్లో పనిచేసే వారికి 100 శాతం ఆరోగ్య రక్షణ, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం కార్మికులకు సామాజిక న్యాయం వంటివి ఉన్నాయి. నేడు, మన ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లను అమలులోకి తెచ్చింది. ఇది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అత్యంత సమగ్రమైన, ప్రగతిశీల కార్మిక ఆధారిత సంస్కరణలలో ఒకటని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం

**హైదరాబాద్ నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు. గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు. ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని స్పీకర్‌ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్‌ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమయం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.

## లక్షల కోట్ల భూములు మింగేస్తున్న రేవంత్ ముఠా

**మొదటి పేజీ తరువాయి...**

కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9,300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం ఐదు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూ కుంభకోణానికి తెర లేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు



ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పు చేయలేదు లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులను కాపాడుతున్న చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి...**



టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని జగన్ హెచ్చరించారు. కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు.ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు.1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

## అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

**వాషింగ్టన్ నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్, కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పని చేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రియాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి, ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి,ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా.రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే,వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది.

## రాయపూర్‌లో మూడు రోజుల పాటు డిజిపిల సమావేశం

**రాయపూర్ నవంబర్ 20 (భద్రాద్రి న్యూస్):**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరు కానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడిరది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరు కానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్

**మొదటి పేజీ తరువాయి...**

కప్ ఫైనల్స్‌లో (51 కేజీల విభాగంలో) అద్భుత ప్రతిభను ప్రదర్శించి మరోసారి ప్రపంచ వేదికపై దేశ కీర్తిని నలుదిశలా చాటారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి...**

వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడిరచారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి ఐదు లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

## కేంద్ర నిధుల కోసం... బీసీలను బలి చేస్తున్న రేవంత్

**మొదటి పేజీ తరువాయి...**



నాయకత్వంలో జరిగిన 130 బీసీ కుల సంఘాల, 45 బీసీ సంఘాల, ఉద్యోగ సంఘాల, విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ అఖిలపక్ష సమావేశానికి మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, ప్రముఖ హీరో ఆర్ నారాయణ మూర్తి, సినీ దర్శకుడు శంకర్, నిర్మాత రామకృష్ణ, జాతీయ బి.సి సంక్షేమ సంఘం కో- ఆర్డినేటర్ డా. ర్యాగ రిషి అరుణ్ కుమార్ హాజరై ప్రసంగించారు. వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, యాదవ సంఘం రాష్ట్ర అధ్యకులు మేకల రాములు యాదవ్, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యకులు శంకర్ ముదిరాజ్, పెరిక సంఘం అధ్యక్షులు విజయకుమార్, గౌడ సంఘం నాయకురాలు అనురాధ గౌడ్, వంశరాజ్ సంఘం మల్లేశం, విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లాలకోట వెంకటాచారి, ఎంబీసీ సంఘం అధ్యక్షులు నిమ్మల వీరన్న, విద్యుత్ ఉద్యోగుల సంఘం కుమారస్వామి, కార్యదర్శి వెంకన్న గౌడ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం హనుమంత ముదిరాజ్, ఉపాధ్యాయుల సంఘం అధ్యకులు కృష్ణుడు, బీసీ పొలిటికల్ జేఏసీ రాజునేత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతం కు తగ్గించి బీసీలకు మోసం ద్రోహం చేసిందని విమర్శించారు. గత ఒక సంవత్సర కాలం నుంచి చట్టబద్ధంగా 42 శాతం ప్రకటించి ఈరోజు పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గమని అన్నారు. ఈ మోసానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకుంటుందని విమర్శించారు. ఇకముందు జరిగేది యుద్ధమేనని, రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మొదటి నుంచే వివిధ పార్టీల మద్దతు ద్వారా పోరాడేతే సాధించే అవకాశం యున్న చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి లోక్ సభలో 240 మంది ఎంపీలు ఉన్న ఒక్కరోజు పార్లమెంట్ ప్రశ్నించలేదు. అలాగే ప్రధానమంత్రితో కలిసి చర్చించ లేదన్నారు.మాజీ స్పీకర్ మధుసూదన్ దారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 22 శాతం తగ్గించి బీసీలను అవమానపరచారని దీనికి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలని అన్నారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే మూడు వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. మూడు వేల కోట్ల బడ్జెటు కంటే బిసి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే మూడు వేల కోట్లను సర్దిచేయడం సులువే కాని రెండు కోట్ల మంది బిసి సమాజం ఎదురుచూస్తున్న రిజర్వేషన్లను సదరక పోవడం ఏమిటని ప్రశ్నించారు.మార్చి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టులో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చని వివరించారు. ఆర్.నారాయణ మూర్తి ప్రసంగిస్తూ బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కృష్ణయ్య 50 సంవత్సరాల పోరాడి ఇంత దూరం తెచ్చారు. దీని ముందుకు తీసుకు పోవాలన్నారు. ఇప్పుడు హైకోర్టులో కేసు ఉంది. ఈ కేసు బలంగా ఉంది. ప్రభుత్వం పేరుగాంచిన సీనియర్ ప్రముఖ అడ్వకేట్లు పెట్టి కేసు వాదించాలి. అలాగే 40 బీసీ సంఘాలు కేసు వేశారు. వారి తరుపున ప్రముఖ అడ్వకేట్లను పెట్టి వాదించాలి. అందరి వాదనలు వినాలి. ఎందుకంటే ఈ కేసు బలంగా ఉంది. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా బలమైన పునాదులు యున్నవి. న్యాయపరమైన అడ్డంకులు లేకుండా జనాభా లెక్కలు తీశారు. ఎలాంటి అవరోధాలు లేవు. కేసు వాదనలు సరిగ్గా వినిపిస్తే 100 శాతం గెలుస్తుంది. అందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## హమాస్ తరహాలో ఆయుధాలను దాచేందుకు ఆసుపత్రుల ఎంపిక

**న్యూఢిల్లీ నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**

ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడిరది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడిరచాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది.

## ప్రపంచ ప్రజలకు మెరుగైన భవిష్యత్తు అందించడమే లక్ష్యం

**జోహన్నెస్‌బర్గ్ నవంబర్ 21(భద్రాద్రి న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికా చేరుకున్నారు. జీ20 వార్షిక సమావేశం నిమిత్తం ఆయన ఈ పర్యటనకు వెళ్లారు. ఈ ఏడాది సమావేశం దక్షిణాఫ్రికా అధ్యక్షతన జరుగుతోంది.వాటర్‌క్లూఫ్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో దిగిన ప్రధాని మోదీకి దక్షిణాఫ్రికా అధికారులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. స్థానిక సాంస్కృతిక కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. జీ20 సమావేశం కోసం జోహన్నెస్‌బర్గ్‌కు చేరుకున్నారు. కీలక అంశాలపై ప్రపంచాధినేతలతో చర్చించేందుకు వేచి చూస్తున్నాను. వివిధ దేశాలతో సహకారాన్ని పెంపొందించుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, తద్వారా యావత్ ప్రజానీకానికి మెరుగైన భవిష్యత్తును అందించడమే లక్ష్యం" అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న మొదటి జీ20 సమావేశం ఇది. 2023లో భారత అధ్యక్షతన జరిగిన సమ్మిట్‌లోనే ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 కూటమిలో సభ్యత్వం లభించింది.ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ పలువురు ప్రపంచాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్ఏ కూటమి ఆరో త్రైపాక్షిక సమావేశంలోనూ మోదీ పాల్గొననున్నారు. ప్రవాస భారతీయులనూ పలకరించనున్నారు. ఈ జీ20 సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కావడం లేదు.

## ఇఎంఆర్ఎస్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది.

# గాజుల గూడెం పాఠశాల విద్యార్థులకు వస్తు సామాగ్రి వితరణ

**- సహకార వారోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమం**

**పాల్వంచ, నవంబర్ 21( భద్రాద్రి న్యూస్):** సహకార వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీ సామాగ్రి వితరణ చేసింది. కేటీపీఎస్, బీటీ పీ ఎస్, వై టి పి ఎస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పట్టణ పరిధి గాజులగూడెం ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు బెంచీలు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని






నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్షులు నూనావత్ కేసులాల్, వైస్ ప్రెసిడెంట్ వల్ల మల్ల ప్రకాష్ రావు, సెక్రటరీ ఎస్ ప్రశాంత్, కోశాధికారి వి రఘుకృష్ణ, డైరెక్టర్లు దానం నరసింహారావు, బి మహీందర్, డి నాగేశ్వరావు, కె నాగేశ్వరావు, డి శ్రీనివాస రావు, టి అనిల్, డి వీరమణి, ఆర్ స్పందన, సిద్దెల హుస్సేన్ లు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో సైతం కొనసాగించాలని పాలకవర్గం సంకల్పించినట్లు అధ్యక్షులు కేసూలాల్ పాత్రికేయులకు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయండి

**- కేంద్ర మంత్రి జయంత్ సింగ్ చౌదరి ని కోరిన టిఆర్.ఎల్పి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్**

**కొత్తగూడెం అర్బన్ , నవంబర్ 10 (భద్రాద్రి న్యూస్ ) :-** భద్రాద్రి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ సింగ్ చౌదరిని ఆ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ కోరారు. తెలంగాణ పర్యటన సందర్భంగా హైదరాబాద్ వచ్చిన రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ అధ్యక్షుడు జయంత్ సింగ్ చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన కట్టా సతీష్ జిల్లాలో పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతు కేవలం సింగరేణి కంపెనీ మీద ఆధారపడి జీవనం కొనసాగించిన నాటి నుండి ఇప్పటి వరకు అనేక మార్పులు జరిగినప్పటికీ జిల్లా కేంద్రం కొత్తగూడెం తో పాటుగా ఇల్లందు ప్రాంతంలో కొత్త పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన పరిశ్రమలు నెలకోల్పేందుకు సహకరించాలని కట్టా సతీష్ కోరారు. పరిశ్రమల స్థాపనతో జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేయాలని కోరారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ,నవంబర్ 20 (భద్రాద్రి న్యూస్):** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని



చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే సింగరేణిలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 21 ( భద్రాద్రి న్యూస్):** సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం" నిర్వహిస్తున్నారు.



ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది.

# దేశంపై మతోన్మాద భూతం

**- తరిమికొట్టాల్సిన బాధ్యత ఎర్రజెండాలదే**
**- మరోవందేళ్లు కూడా ప్రజలతో మమేకం**
**- బూటకపు ఎన్ కౌంటర్లతో మావోయిస్టులను చంపడం సరికాదు**
**- ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ చేపట్టాలి**
**- కూనంనేని, చాడా**

**పాల్వంచ , నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-** దేశంపై మతోన్మాద భూతం రాజ్యమేలుతోంది, ఎర్రజెండాలన్నీ ఏకమై ఆ కాషాయి భూతాన్ని తరమికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా జోడాఘాట్లో ప్రారంభమైన బస్సు జాత మహబూబా బాద్ జిల్లా మీదుగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు రాజీవ్ నగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా ఇల్లెందు పట్టణంలోని చేరుకుని పాతబస్టాండ్ సెంటర్ వద్ద సభ నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం సమీపంలోని ఇల్లెందు క్రాస్రోడ్కు జాత చేరుకోవడంతో పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అక్కడ్నుంచి ర్యాలీగా బయలుదేరి పాల్వంచకు చేరుకుంది. కిన్నెరసాని రోడ్లో భారీబహిరంగ సభ జరిగింది. రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని, చాడా మాట్లాడుతూ మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్లైన్ పెట్టి మరీ చంపుతున్నారని మండిపడ్డారు. అడవుల్లో నిక్షిప్తమైన ఉన్న అపార ఖనిజ సంపదను కాజేసేందుకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదని, శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణహోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆచరణీయమైనవని, మనుష్యులను హతమార్చినంత మాత్రాన సిద్ధాంత పునాదులను కదిలించలేరన్నారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వందేళ్లవుతోందని, భారత స్వతంత్ర సంగ్రామంలో కూడా తనదైన పాత్ర పోషించి స్వదేశ కాంక్ష రగిలించి తమ ప్రాణాలను దేశంకోసం పణంగా పెట్టారని గుర్తు చేశారు. ఈ వందేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, కార్మికులు, రైతుల పక్షాన నిరంతర పోరాటాలు సాగించిన ఘనత సిపిఐదే అన్నారు. మరోవందేళ్లయినా ప్రజా క్షేత్రంలో మనగలమని, ఇదే స్ఫూర్తితో నిరంతర పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 26వ తేదిన ఖమ్మం కేంద్రంగా




సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ ఐదు లక్షల మందితో జరగనుంది. ఈ ముగింపుకు 45 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టుల పనైపోయిందని అవాకులు చెవాకులు పేలే వారికి ఈ వేడుక కనువిప్పు కావడంతో పాటు దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా మిగిలిపోతుందని చెప్పారు. దీనిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతా శనివారం భద్రాచలంలో ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠారెడ్డి, రాష్ట్ర నాయకులు రెహమాన్, లక్ష్మీ, నరాటి ప్రసాద్, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రేస్ ఎల్లయ్య , సుధాకర్, నిమ్మల రాంబాబు, విశ్వేశ్వరరావు, పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్) :** దమ్మపేట మండల పరిధిలోని మొండెవర్రే గ్రామానికి చెందిన మోదుగు ప్రసాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్న ప్రసాద్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. వారికి మంచి వైద్యం అందాలని వైద్యులను కోరారు. ఏదైనా ఆపద ఉంటే నన్ను సంప్రదించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కోట కన్నారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్**

**- మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో 100 ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ -21( భద్రాద్రి న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్, 22న) శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా మార్కెటింగ్ సేల్స్ అండ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుకు ఎస్సెసి, ఏదైనా డిగ్రీ అర్హత గల 20 నుండి 40 వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు. మొత్తం 100 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9666710273 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం

**కామేపల్లి , నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్ ):** కామేపల్లి మండలం లోని గోవింద్రాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొడ్డు సునీత లక్ష్మీనారాయణ అత్తయ్య బొడ్డు సక్కుబాయి పండితాపురం కాంగ్రెస్ నాయకులు ధరావత్ లాకు సతీమణి ధరావత్ మీరి లు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది పార్టీ కార్యకర్తలుతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎంత తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే ఇండ్ల బిల్లులు అంత త్వరగా మంజూరు అవుతాయని,ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,రాబోయే గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించుకోవాల్సిన అవసరం



ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, నల్లమోతు మల్లికార్జున్ తోటకూరి శివయ్య నల్లమోతు రవి బొడ్డు లక్ష్మీనారాయణ, శీలం పుల్లయ్య గబ్రు నాయక్, కేలోత్ భాస్కర్ పుచ్చకాయల సత్యనారాయణ భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావతలాలు, లాకు ప్రేమ్ కుమార్ భూక్య రవి, సోమన బోయిన మల్లికార్జున్, బాదావత్ నాగరాజు, బానోత్ మంగీలాల్, బానోత్ రాము, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పీటలపై కాదు.. ఐసీయూలో వివాహం!

**కొచ్చి, నవంబరు 21:** పెళ్లి అంటే అదొక పండగ, ఎన్నో కలలు, మరెన్నో కోరికలు ఉంటాయి. కేరళలోని అలప్పుళకు చెందిన అవనికి కూడా అలాంటి ఉత్సాహంతోనే ఆ రోజు ఉదయం మొదలైంది. తంబోలికి చెందిన శరణ్తో శుక్రవారం మధ్యాహ్నం వివా హం జరగాల్సి ఉండగా.. అలంకరణ కోసం కుమారకోమ్ బయలుదేరింది. అయితే మార్గమధ్యలో రోడ్డు ప్రమాదానికి



గురై కొచ్చిలోని ఓ ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతోంది. అయితే, పెళ్లి వాయిదా వేయడం ఎందుకని భావించిన ఇరు కుటుంబాల పెద్దలు ముహూర్త సమయంలోనే ఆస్పత్రి బెడ్పైనే పెళ్లి నిర్వహించాలనుకున్నారు. బెడ్పైనే ఉన్న అవనికి కుటుంబీకుల సమక్షంలో వరుడు తాళి కట్టాడు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రథమ స్థానంలో "త్రివేణి"





**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షిత్ ఎనిమిదో తరగతికి చెందిన విజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవుడు లేనిదే ఈ సృష్టి లేదు అని గ్రహించాలి





**చౌటుప్పల్ నంబర్ 21(భద్రాద్రి న్యూస్) :** శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో 21/11/2025 శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన బీమిడి ప్రదీప్ జీ - ప్రణతి, దంపతులు వారి కుమారుడు అభినవ కార్తికేయ, కూతురు హరిణి బాయి, అమ్మ నర్సమ్మ గారి కుటుంబ సభ్యులు ఈరోజు అన్నప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు దేవుని మహిమ లేనిదే ఈ జగత్ లేదు పంచ భూతలను ఆ దేవుడే మానవ మనుగడ కోసం సృష్టించినాడు సకలచర జీవులలో ఆ భగవంతుడు ఉన్నాడు వాటిని మనము కాపాడుకుంటే మానవ మనుగడ కొనసాగుతది లేక వినాశనం తప్పదు అందుకే ప్రతి మనిషిని ప్రతి ప్రాణిని ప్రేమగా అందరించాలి అన్నాడు అయ్యప్ప అనుగ్రహం సకలక్షర జీవరాశులపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు కుంటల శశికాంత్ పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి బీసీ కాలనీకి చెందిన జగ్గానీ రాజు కుటుంబానికి ఆర్థిక చేయూత నందించిన షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి, నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**
%కారేపల్లి మండల కేంద్రం బీసీ కాలనీలో నివసించిన జగ్గానీ రాజు గత వారం కన్నుమూసిన విషయం తెలియగానే, దశదిన కార్యక్రమం నేపథ్యంలో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌసుద్దీన్ వెంటనే స్పందించారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ "జగ్గానీ రాజు మృతి ఆ కుటుంబాన్ని నిరాశ్రయులను చేసింది. ఇలాంటి ఆపత్కాలంలో మనుషులకి తోడు నిలబడటం మన బాధ్యత. ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటాను. ఆ దేవుడు మీకు ఓదార్పు, ధైర్యం ఇవ్వాలి" అని అన్నారు. అంత దుఃఖ సమయంలో ముందుకు వచ్చి సహాయం చేసినందుకు షేక్ గౌసుద్దీన్‌కు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, బిఆర్ఆర్ ఉద్యమ నాయకుడు సోమందల నాగరాజు, బస్టాండ్ సెంటర్ హమ్మాలి అధ్యక్షుడు ఆరెల్లి శ్రీరాములు, తురుక కోటి, మేకలు తిరుపయ్య, రాబోతు కోటి, తురక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని లక్కీడ్రా స్కీమ్

### - పోలీస్ అదుపులోకి ముద్దాయిలు



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**
ఎలాంటి అనుమతులు లేని లేకుండా లక్కీ డ్రా స్కీమ్ అంటూ ప్రజలను మోసం చేస్తూ, ప్రజల నుండి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేస్తూ ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్న ఓ ముఠాను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు వివరాలు వెళితే...
విశ్వసనీయ సమాచార మేరకు స్తంభానినగర్ లో రెడ్డి బోయిన నిలయం అనే అపార్ట్మెంట్ ఫ్లాట్ నంబర్-102 లో నివాసం ఉంటున్న ఆలస్యం వినయ్ కుమార్ అనే లక్కీ డ్రా లో 500 రూపాయలకే 30 లక్షల ప్లాటు అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే సమాచారంతో ఖమ్మం 1టౌన్ ఎస్ఐ, మౌలానా ఆలస్యం వినయ్ కుమార్ ని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు ఆలస్యం వినయ్ కుమార్ ఏవినయ్ 24సం.లు ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో ఎటువంటి పర్మిషన్ లేకుండా లాటరీ స్కీం కి సంబంధించిన బుక్స్ ప్రింట్ చేపించుకొని, ఒక్కొక్క రిసిప్ట్ కి 500 రూపాయలు తీసుకుంటూ లాటరీలో గెలిస్తే మీకు ల్యాండ్ వస్తుంది అని చెప్పి మోసం చేస్తున్నాడని తెలిపారు. తన తల్లి అయిన ఆలస్యం నాగమణి పేరు మీద నేరడ గ్రామం చింతకాని మండలానికి చెందిన చింతల అనూష పేరు మీద ఉన్న 563-24 %వాన్.ంం% స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ (%ఙ.చీశ%:4990/2024) చేపించాడు. వాస్తవానికి ఆ స్థలం విలువ అంత లేకపోయిన ముద్దాయి %×ఖఖీ% హోమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్ నుండి తనకా లోన్ తీసుకుని, ల్యాండ్ ని 20 లక్షల రూపాయలకు కొన్నట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేపించాడు. కానీ ముద్దాయి వాస్తవానికి వారికి ల్యాండ్ అమ్మిన చింతల అనూష గారికి 7 లక్షల మాత్రమే చెల్లించినాడు. ముద్దాయి కొన్న ల్యాండ్ యందు ఒక నాలుగు గదుల రేకుల షెడ్డు కలదు. ప్రజలని ఈ ల్యాండ్ ఎక్కువ రేటు ఉంది అని నమ్మించాలని ముందు నుంచి పథకం వేసుకున్నాడు. పథకం ప్రకారం ముద్దాయి ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో 50 పుస్తకాలు "2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్ లక్కీ డ్రా, 500 రూపాయలకే 563 గజాల స్థలము తూర్పు ఫేసింగ్ గల ఓపెన్ ఫ్లాటు(సుమారు 30 లక్షలు విలువ)" ప్రింట్ చేయించినాడు. లక్కీ డ్రాకు సంబంధించి తను ఎటువంటి లైసెన్సు తీసుకోలేదు. ఒక్కొక్క పుస్తకంలో 100 పేజీల చొప్పున మొత్తం 50 పుస్తకాలు కలిపి 5000 పేజీలు అవుతాయి. ఒక్కొక్క పేజీ కి 500 రూపాయలు చొప్పున 5000 పేజీలకి 25 లక్షల రూపాయలు వస్తాయని ప్లాన్ వేసుకుని దీన్ని అమలు చేయడానికి, ప్రచారం నిమిత్తం మరియు టోకెన్లు అమ్ము నిమిత్తం ఒక 13 మందిని ఒక 500 రూపాయల టోకెన్ కి 50 రూపాయల చొప్పున కమిషన్ ఇస్తానని చెప్పి నియమించినాడు. నియమించుకున్న 13 మంది వ్యక్తులకు 23 లక్కీ డ్రా పుస్తకాలు ఇచ్చి మిగిలిన పుస్తకాలని ముద్దాయి వినయ్ కుమార్ తన వద్ద ఉంచుకున్నాడు. ముద్దాయి వినయ్ కుమార్ ఇప్పటివరకు 533 మందికి టోకెన్లను అమ్మి 2,66,500/- పొందినాడు. ముద్దాయి వద్ద నుంచి 27 లక్కీ డ్రా పుస్తకాలు, 533 రిసిప్టులు మరియు ముద్దాయి సెల్ ఫోన్ ని సీజ్ చేయడం జరిగింది. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరుగుతుంది.

**- ప్రజలకు విజ్ఞప్తి**
ప్రజలు ఎవరూ కూడా ఇటువంటి వారిని నమ్మి ఎట్టి పరిస్థితుల్లో మోసపోవద్దు. ఇటువంటి వ్యక్తులకు సంబంధించిన సమాచారం మీకు తెలిసిన యెడల వెంటనే పోలీస్ డయల్-100 నంబర్ కి లేదా సమీప పోలీస్ స్టేషన్ నంబర్ కి కాల్ చేసి తెలియపరచగలరు. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి ఫోన్ నెంబర్లు గోప్య ముగా ఉంచబడతాయి.

# గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి తుమ్మలకు, జిల్లా కలెక్టర్‌కి వినతి





**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):-** ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని ఖమ్మం జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కేంద్రంలో గంగపుత్ర సంఘ భవనానికి స్థలం కేటాయించాలని, గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహకరించాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు ఇస్తున్న విధంగా ఆసరా పింఛను వర్తింపజేయాలని, 18 సంవత్సరాలు నిండిన గంగపుత్ర యువకులకు బేషరతుగా స్కిల్ టెస్ట్ లేకుండా సభ్యత్వాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఏర్పాటు చేయాలని, చేపల మార్కెట్లు ఉచితంగా కేటాయించాలని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి దొంగ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం సొసైటీకి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయాలని కోరారు. గంగపుత్రులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని మంత్రి తుమ్మలకు వినతి . ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడినటువంటి బెస్తలకు ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బెస్తలకు టికెట్లు కేటాయించి గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర అధ్యక్షుడు చేతి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు సింగం అంజయ్య వంగాల వెంకట్, నాయకులు కందర బోయిన మురళి, కన్నం రమేష్, గోధుమల శ్రీనివాసరావు, కన్నం నరేందర్, మోసం యుగంధర్, సోమనబోయిన కుమార్, డోలి ప్రేమ్ సాగర్, సింగరపు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్

### - సినీ నటుడు బ్రహ్మజీ, దర్శకుడు వేముగంటి

### - ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):**
చెట్లే సమస్త జీవకోటి మనుగడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉండన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లూ చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుణాయాది, సరిపూడి



సతీష్, మట్టా సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐఖ్యతతోనే బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట

- మతోన్మాదాన్ని తరమికొట్టకుంటే దేశం అదోగతి పాలు
- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర
- ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం
- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి
- సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ కావాలి
- ఐదు లక్షలమందితో ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ
- కూనంనేని, బాలనర్సింహ

**కొత్తగూడెం టౌన్ ,నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐఖ్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహ పిలునిచ్చారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోనికి ప్రవేశించింది. నాయకులగూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, బాల నర్సింహ మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమాతల చిచ్చు రేపుతూ ఐఖ్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకంపై ఉన్న ఏకైక పార్టీ అని చెప్పారు. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో మందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరవు, ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పదేపదే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధించిన 2026 మార్చి నెలాఖ గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. ప్రక్కనే ఉన్న పాకిస్థాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు. మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రథం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. కమ్యూనిస్టుల పని అయిపోయింది అంటూ అవకాలు చెవాకులు పేలిన వారి నోళ్లు మూతపడేలా, కనీవినీవిరుగరని రీతిలో ఈ శతవసంత ముగింపు సభ జరగనుందన్నారు. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడు నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు ఎస్కీ రమణమూర్తి, నెరేళ్ల రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజాభ్యున్నతి

- చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ పతాకస్థాయి
- జిల్లా స్థాయి పోటీలకు కారేపల్లి విద్యార్థుల అర్హత



**కారేపల్లి, నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం సమాజ అభ్యున్నతికి అత్యంత కీలకమని జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి, గుత్తా ఫణికుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కారేపల్లి మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్నాయని, అలాంటి అవరోధాలను తొలగించగల శక్తి శాస్త్రానిదేనని వీరు స్పష్టం చేశారు. పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మండల స్థాయి పోటీల్లో మోడల్ స్కూల్, బాజుమల్లాయిగూడెం, డీఏవీ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపించి మొదటి స్థానం సాధించారు. దీంతో వారు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించారు. రెండో స్థానంలో కారేపల్లి హైస్కూల్, మైనార్టీ గురుకులం విద్యార్థులు నిలవగా, మూడో స్థానంలో కోమట్లగూడెం హైస్కూల్, కారేపల్లి కేజీబీవీ విద్యార్థులు నిలిచారు. విజేతలకు నిర్వాహకులు సన్మానిస్తూ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు, నిర్వాహకులు పాల్గొన్నారు. శాస్త్ర స్ఫూర్తి పరచిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతకే ప్రాధాన్యం

- డీఎస్‌వో చందన్‌కుమార్ అకస్మాత్తు తనిఖీలు
- నాణ్యమైన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశాలు





**కారేపల్లి, నవంబర్ 21 (భద్రాద్రి న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత, నాణ్యత ప్రమాణాల అమలుపై శుక్రవారం జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న కారేపల్లి, మాధారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన ప్రతి అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ధాన్యం రాశుల తేమ శాతం, రికార్డుల నమోదు విధానం, కొలత పరికరాల వినియోగం, ధాన్యం నిల్వ స్థితిపై విపులంగా సమాచారం సేకరించారు. నాణ్యమైన ధాన్యాన్ని కాంటా పెట్టించి, కేటాయించిన మిల్లులకు ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే తరలించాలని డీఎస్‌వో స్పష్టం చేశారు. మిల్లులకు తరలించిన ప్రతి బచ్చా ధాన్యానికి సంబంధించిన రైతుల వివరాలను వెంటనే టాబ్‌లలో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం పైకాన్ని రైతుల ఖాతాల్లో యథాశీఘ్రం జమ చేసే దిశగా చర్యలు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. "రైతులకు ఇబ్బంది కలగకుండా, పారదర్శక కొనుగోలు వ్యవస్థను కట్టుబడిగా అమలు చేస్తాం" అని డీఎస్‌వో అన్నారు. ఈ తనిఖీలో ఏవో బీ. అశోక్‌కుమార్, సివిల్ సప్లయి ఆర్ఐ వీరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ ఆదాయం నుంచి జీఎస్టీ కట్టాల్సిందే!

- రాష్ట్రంలోని పలు ఆలయాలకు నోటీసులు జారీ
- అర్చన, అభిషేకం, వసతి గృహాలు, షాపుల అద్దెలు, ప్రసాదాలు, తలనీలాల విక్రయంపై పన్ను విధింపు
- గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న బకాయిలు
- మినహాయింపు కోరుతున్న దేవాదాయ శాఖ

**హైదరాబాద్, నవంబరు 21 (భద్రాద్రి న్యూస్) :** ఇష్టదైవానికి భక్తితో అర్చన, అభిషేకం, ఇతర ప్రత్యేక పూజలు చేయించినా... కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రసాదం కొనుగోలు చేసి తీసుకెళ్లినా... జీఎస్టీ చెల్లించాల్సిదేనట. ఈ మేరకు తెలంగాణలోని అన్ని ప్రముఖ ఆలయాలకు సంబంధిత అధికారులు వరుసగా నోటీసులు పంపుతుండడంతో దేవాదాయ శాఖ అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. యాదగిరి గుట్ట, వేములవాడ, భద్రాచలం, కొండగట్టు, కొమరవెల్లి మల్లన్న, బాసర సరస్వతి ఆలయాలతోపాటు మరికొన్ని చిన్న ఆలయాలకు ఈ తరహా నోటీసులు జారీ అయ్యాయి. అర్చన, అభిషేకం వంటి ఆర్జిత సేవలు, ఆలయాల వద్ద గదులు, వ్యాపార సముదాయాలు అద్దెకు ఇవ్వడం, ప్రసాదాల విక్రయం, ఆలయానికి సంబంధించిన ఫొటోలు, వెండి, బంగారు ప్రతిమల విక్రయం తదితర మార్గాల్లో ఆలయాలకు ఆదాయం సమకూరుతుంది. ఈ ఆదాయంపైనే జీఎస్టీ విధిస్తున్నారు. వ్యాట్ (విలువ ఆధారిత పన్ను) విధానం అమలులో ఉన్నప్పుడు ఆలయాలకు మినహాయింపు ఉండేది. 2017 నుంచి జీఎస్టీ అమల్లోకి రాగా, ఆలయాలకు వచ్చే ఆదాయంపైనా పన్ను విధిస్తున్నారు. జీఎస్టీ నుంచి ఆలయాలను మినహాయించాలని స్థానిక అధికారులు పలుమార్లు కోరినా.. ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఒక్కో ఆలయం కోట్లాది రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉంది. బకాయిలపై అప్పీలుకు వెళ్లాలన్నా.. విధించిన జీఎస్టీపై 10% ఫీజు చెల్లించాల్సి ఉండటంతో దేవాదాయ శాఖ అధికారులు సాహసించడం లేదు. "భక్తులు హుండీలో వేసే కానుకలు, విరాళాలకు మాత్రమే పన్ను మినహాయింపు ఉంది. ఆర్జిత సేవలు, గదులు, వ్యాపార సముదాయాల అద్దె, కొబ్బరి చిప్పల విక్రయం తదితరాలపై కేంద్రం జీఎస్టీ విధిస్తోంది. ఆలయ నిర్వహణ, పలు నిర్మాణాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసే



సమయంలోనే జీఎస్టీ చెల్లిస్తున్నాం. మరోసారి ఆలయ ఆదాయంపై జీఎస్టీ విధించడం సరికాదు. జీఎస్టీపై అప్పీలుకు వెళ్దామన్నా.. 10%ఫీజు చెల్లించాల్సి ఉండడం ఆర్థికంగా భారంగా మారింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటే భక్తులకు మేలు జరుగుతుంది" అని దేవాదాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఆలయాల్లో నిర్వహించే ఆర్జిత సేవలకూ పన్ను విధించడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నారు.

# సోషల్ మీడియాలో ఇళయరాజా ఫొటో వాడొద్దు

- మద్రాస్ హైకోర్టు ఆదేశం



**చెన్నై, నవంబరు 21 (భద్రాద్రి న్యూస్)** ప్రముఖ సంగీత స్వరకర్త 'ఇసైజ్ఞాని' ఇళయరాజా ఫొటోను సామాజిక మాధ్య మాలైన ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి నెట్‌వర్కింగ్ సైట్లలో ఉపయోగిం చడంపై మద్రాస్ హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించి ంది. ఈ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలో తన అనుమతి లేకుండా తన ఫొటోను ఉపయోగించడాన్ని నిషేధించాలని కోరుతూ ఇళయరాజా హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఏఐ టెక్నాల జీ సాయంతో తన ఫొటోను మార్ఫింగ్ చేసి వాణిజ్యపరంగా వినియోగిస్తూ ఆదాయాన్ని అర్జిస్తున్నారని, ఇది తన వ్యక్తిగత హక్కులను హరించే చర్య అని పేర్కొన్న ఇళయయరాజా..ఇకపై తన అనుమతి లేకుండా ఎవ్వరూ ఉపయోగించకుండా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనను పరిగణన లోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఇళయరాజా ఫొటోలను ఆయన అను మతి లేకుండా సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లలో తాత్కాలికంగా ఉపయోగిం చరాదని స్పష్టం చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# ఏకగ్రీవం అయిన పంచాయతీలకు 10 లక్షల చొప్పున ప్రోత్సాహకం

- ఏకగ్రీవ ఎన్నికల ద్వారా పల్లెల అభివృద్ధి
- ఏడాదిన్నరలో చేనేత రంగానికి వెయ్యి కోట్లు: తుమ్మల

**రఘునాథపాలెం/హైదరాబాద్, నవంబరు 21 (భద్రాద్రి న్యూస్)** "రానున్న గ్రామ పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం ద్వారా పల్లెలు సజావుగా అభివృద్ధి చెందుతాయి. ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుంది" అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెంలో 33కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌లోని చేనేత భవన్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ) ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి వెయ్యి కోట్లు కేటాయించిందని తెలిపారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరెలు పంపిణీ చేయటంతో చేనేత రంగానికి చేయూత లభించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వెంకటగిరిలో మాత్రమే ఐఐహెచ్‌టీ ఉండేదని, సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి ఒప్పించి ఐఐహెచ్‌టీని తెలంగాణకు మంజూరు చేయించారని



తెలిపారు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టినట్లు చెప్పారు.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem - 507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046